విద్యార్థులు పుస్తక పఠనంపై ఆసక్తి పెంచుకోవాలి

విశాలాంధ్ర-కనిగిరి : విద్యార్థులు పుస్తక పఠనంతో ఆసక్తి పెంచుకోవాలని ఎంఈఓ నారాయణరెడ్డి అన్నారు. బుధ వారం గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారో త్సవాల భాగంగా పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఎంఈఓ నారాయణరెడ్డి మాట్లాడుతూ "మద్యం వద్దు పుస్తకాలు ముద్దు" అని పుస్తకాల యొక్క ప్రాముఖ్యత చాలా విలువైె నదని మంచి జ్ఞానం లభిస్తుందని మహనీయుల పుస్తకాల చరిత్రలను ప్రతి ఒక్కరూ చదవాలని గ్రంథాలయం యొక్క ప్రాముఖ్యతను గురించి తెలియజేశారు. అనంతరం జెవివి గయాజ్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలపై విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా మంచి సన్మార్గంలో నడవాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా 11 మంది విద్యార్థులు గ్రంథాలయ సభ్యత్వం తీసుకున్నారు. గ్రంథపాలకుడు అహ్మద్ షరీఫ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గౌస్, అనూష, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

దిశ యాప్ మహిళలకు రక్షణ

విశాలాంధ్ర-ముండ్లమూరు : దిశ యాప్ ఆపద సమయంలో మహిళలకు ఎంతో రక్షణగా ఉంటుందని ఎస్ఐ యువి కృష్ణయ్య అన్నారు. మండల కేంద్రమైన ముండ్లమూరులో బుధవారం బస్టాండ్ సెంటర్, అద్దంకి దర్శి రహదారులలో వెళు తున్న ప్రయాణికులకు, ప్రజలకు, దిశయాపై అవగాహన కల్పించి వారి ఆండ్రాయిడ్ మొబైల్లో దిశా యాప్ను ఇన్స్టాల్ చేయించారు. ఎస్సై మాట్లాడుతూ మహిళలు ప్రయాణ సమయాలలో ఆటోలు, కార్లు ఎక్కేటప్పుడు ముందుగా వాహనాలకు ఉన్న నెంబర్ ప్లేట్లను మొబైల్ ద్వారా ఫోటో తీసుకోవాలన్నారు. ఏదైనా ప్రమాదం అనిపిస్తే దిశ యాప్ పై బటన్ నొక్కి పోలీసులకు మెసేజ్ పంపిస్తే ఆ మెసేజ్ ద్వారా మీరు ఉన్న చోటుకి పోలీసులు వచ్చి రక్షణ కవచం లాగా ఏర్పడి ప్రాణాపాయం నుండి కాపాడతారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ పవన్, పోలీసులు మరియు బాబు, అంజిబాబు, మహిళా సంరక్షణ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలపై అవగాహన

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు మండలములోని గ్రామ వ్యవసాయ సహాయకులకు సహాయ వ్యవసాయ సంచాలకులు బాలాజీ నాయక్ అధ్వర్యంలో వివిధ రకాల పైర్లలో సమగ్ర యాజమాన్య పద్ధతులు మరియు సస్యరక్షణ చర్యలపై అవగాహన మరియు శిక్షణ కార్యక్రమం నిర్వహిం చబడింది. ముఖ్యంగా వరి, జొన్న, కంది పైర్లలో ఇప్పుడు ఉన్న చీడ పీడలను అరికట్టేందుకు సస్యరక్షణ చర్యలు క్షేత్ర స్థాయిలో వివరించడమైనది. మండల వ్యవసాయ అధికారి కె.రాజశ్రీ, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

డాక్టర్ జయ ప్రకాష్ సాయికి వివాహ ఆహ్వాన పత్రికను అందజేసిన బైరెడ్డి

విశాలాంధ్ర-పామూరు : సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయ రామిరెడ్డి కుమారుడు జస్వంత్ రెడ్డి, అనూషరెడ్డిల వివాహ మహోత్సవం ఈ నెల 23వ తేదీన స్థానిక పువ్వాడి కన్వెన్షన్ హాల్ నందు జరుగును. స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ అడ్వైజర్, తిరుపతి, తిరుమల స్వచ్ఛాంధ్ర అడ్వైజర్ డాక్టర్ జయ ప్రకాష్ సాయిని హైదరాబాద్‌లో కలసి వివాహ ఆహ్వాన పత్రికను బైరెడ్డి జయరామిరెడ్డి అందజేశారు. కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, ఒమీగ, వివేక విద్యాసంస్థల కరస్పాండెంట్ కల్లూరి రామిరెడ్డి ఉన్నారు.

17న దివ్యాంగులకు గుర్తింపు శిబిరం

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : ఈ నెల 17న యర్రగొండపాలెంలో దివ్యాంగులకు గుర్తింపు శిబిరం యర్రగొండపాలెంలోని అంబేద్కర్ భవనంలో నిర్వహించ నున్నట్లు విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు అర్చన బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ దివ్యాంగులకు, వయోవృద్ధులకు సహాయార్థము అవసరమైన ఉపకరణములు ఉచితంగా పంపిణీ చేస్తామ న్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన ఏఎల్ఎమ్ సీఓ సారథ్యంలో నిర్వహించే ఈ క్యాంపు నందు వీల్ చైర్స్, ట్రై సైకిల్స్, బ్యాటరీ ఆపరేటెడ్ ట్రై సైకిల్స్, చంక కర్రలు, అందుల చేతి కర్రలు, శ్రవణ యంత్రములు తదితర ఉపకర ణాలు అర్హులైన దివ్యాంగులకు ఉచితంగా అందజేయను న్నట్లు తెలిపారు. అవసరమైన దివ్యాంగులు, వృద్ధులు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఆధార్ కార్డు, సదరం సర్టిఫికెట్, యూడి ఐడి కార్డు, ఆదా యం సర్టిఫికెట్ నకలు తీసుకొని రావాలని ఆమె తెలిపారు.

వివాహ వేడుకల్లో జడ్పీటీసీ దద్దాల

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : కనిగిరి పట్టణంలోని సీపీఐ కనిగిరి నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ యాసీన్ కుమార్తె కౌశన్ వివాహ కార్యక్రమానికి హనుమంతునిపాడు మండల జడ్పీటీసీ మరియు దద్దాల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ దద్దాల నారాయణ ముఖ్య అతిథులుగా పాల్గొని నూతన వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి శుభా కాం క్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్యుమెంట్ రైటర్ సింగరాజు శ్రీహరి మరియు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల రథసారథి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి



విశాలాంధ్ర-పామూరు : పేద బడుగు బలహీన వర్గాల ప్రజలందరికీ అందించాలన్న లక్ష్యంతో నవరత్నాల రూపం లో సంక్షేమ పథకాలను సృష్టిం చిన రథసారథి ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి అని ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుస్సేన్ రెడ్డి, వైసీపీ మండల యువజన అధ్యక్షులు, పట్టణ ఉప సర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్ లు అన్నారు. బుధవారం స్థానిక 4వ సచివాలయం పరిధిలో ఎంపీటీసీ షేక్ అబ్దుల్ ఆధ్వర్యంలో జగన్ మోహన్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్‌కు ఎందుకు కావాలి కార్యక్రమంను సర్పంచ్ అల్లూరి రాగమ్మ అధ్యక్ష తన నిర్వహించిన సభలో ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుస్సేన్ రెడ్డి, పట్టణ ఉప సర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్‌లు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన ధ్యేయంగా పాలన సాగిస్తున్నార న్నారు.కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాం బాబు, వైసీపీ పట్టణ అధ్యక్షులు షేక్ జాంద్ బాషా (సెంట్రింగ్ బుజ్జి), మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ కాజా నాయక్ రసూల్, షేక్ ఖాదర్ బాషా, గట్ల విజయ భాస్కర్‌రెడ్డి, షేక్ సలీం తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ఘన విజయం ఖాయం

విశాలాంధ్ర-ముండ్లమూరు : రానున్న ఎన్నికల్లో టీడీపీ ఘనవిజయం సాధించడం ఖాయమని మండల టీడీపీ అధ్యక్షులు కూరపాటి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని పసుపుగల్లు గ్రామంలో బుధవారం బాబు షూరిటీ, భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం చేపట్టి ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ వైసీపీ పాలనలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వచ్చే ఎన్నికలలో ప్రజావ్యతిరేక ప్రభుత్వాన్ని గద్దె దింపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. వైసీపీ అరాచక పాలనకు చరమగీతం పాడేలా ప్రజల్లో చైతన్యం తెస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వరగాని పోలు, బూత్ కన్వీనర్ వరగాని అ రోను, యూనిట్ ఇన్‌ఛార్జ్ పందుగల శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య ప్రభుత్వాలను ఏర్పాటు చేయడంలో యువతే కీలకపాత్ర

కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ప్రజాస్వామ్య ప్రభుత్వాలను ఏర్పాటు చేయడంలో యువతే కీలకపాత్ర పోషిస్తుందని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ చెప్పారు. దీని కోసం అర్హులైన వారందరూ ఓటరుగా నమోదు చేయించుకోవాలని పిలుపునిచ్చారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవడానికి బుధవారం క్విజ్ కాలేజీలోని విద్యార్థులకు నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏ ప్రభుత్వం అధికారంలో ఉండాలో ప్రజలే నిర్ణయించుకోవడానికి ఐదేళ్లకోసారి ఎన్నికలు జరుగుతుంటాయని చెప్పారు. 18 ఏళ్లు నిండిన వారు వచ్చే ఏడాది జరిగే ఎన్నికలలో ఓటు వేయబోతున్నారని ఆయన అన్నారు. 18 ఏళ్లు నిండినా ఇప్పటికీ ఓటరుగా నమోదు చేసుకోని వారు తక్షణమే దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ చెప్పారు. పాలకులుగా ఎవరు ఉండాలో నిర్ణయించే అధికారం ఓటర్లకు రాజ్యాంగం కల్పిస్తున్నందున సమాజంలో జరుగుతున్న పరిణామాలను కూడా గమనిస్తూ ఉండాలని విద్యార్థులకు ఈ సందర్భంగా ఆయన సూచించారు. తమ పరిసర ప్రాంతాలలో ఇప్పటికీ ఓటరుగా నమోదు చేసుకోని అర్హులు ఉంటే వారికి కూడా ఈ విషయాలను తెలియజేయాలని కలెక్టర్ చెప్పారు. 18 ఏళ్లు పూర్తికాబోతున్న వారు కూడా ప్రాస్పెక్టివ్ ఓటరుగా నమోదు చేసుకునే అవకాశాన్ని ఎన్నికల సంఘం కల్పించిందన్నారు. వీటిని గమనించి క్విజ్ కాలేజీలోని విద్యార్థులందరూ ఓటర్లుగా నమోదు కావాలని ఆయన పిలుపునిచ్చారు. యాజమాన్యం కూడా ఈ దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ వై.వి. హనుమంతరావు మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవడంతోపాటు ఓటు వేయాలని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. కళాశాలలోని విద్యార్థులందరూ ఈ విధంగా ముందుకు వచ్చేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్కు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ. విశ్వేశ్వరరావు, తహశీల్దార్ మురళి, కళాశాలలోని వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలి

జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్

విశాలాంధ్ర-ఒంగోలు : మాదిగ సంక్షేమ పోరాట సమితి ఆధ్వర్యంలో డిసెంబర్ ఆరవ తేదీన జరగనున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సభ బ్రోచర్‌ను జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆవిష్కరించారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్‌లో జరిగిన బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు ముందుకు తీసుకువెళ్లాలని ఆయన కొనియాడారు. డిసెంబర్ 6వ తేదీన తప్పనిసరిగా నేను హాజరవుతానని నిర్వాహకులకు తెలిపారు. ఈ సందర్భంగా మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు సుజన్ మాదిగ కలెక్టర్ తో మాట్లాడుతూ, గత 6 సంవత్సరాల నుండి మాదిగ సంక్షేమ పోరాట సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి సభ జరుగుతున్నామని, ఈ సభకు జిల్లా అధికారులను, రాజకీయ నాయకులను, దళిత సంఘాల నాయకులను ఆహ్వానిస్తామని, సుమారు 1500 పైగా వృద్ధులు, వితంతువులకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేస్తామని, అదేవిధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను ప్రజలకు తెలియజేస్తామని, ఈ కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహిస్తామని కలెక్టర్ కు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డప్పు చర్మకారుల సంఘం అధ్యక్షులు ఆంజనేయులు మాదిగ, కళల దండోరా ఎడిటర్ ప్రసాద్, ఎం ఎస్ పి ఎస్ నాయకులు కన్నా మాదిగ, అభిషేక్ మాదిగ, శేఖర్ మాదిగ, ఎలియాజర్ మాదిగ, శాంతన స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ జయ కుమార్ పలువురు పాల్గొన్నారు.

సయ్యద్ యాసీన్ కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొన్న సీపీఐ నాయకులు

విశాలాంధ్ర-కనిగిరి : సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ సయ్యద్ యాసిన్ ద్వితీయ కుమార్తె కౌసైన్ వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. బుధవారం కనిగిరి పవిత్ర కన్వెన్షన్ హాల్లో కౌసైన్ - ఆస్పాక్‌ల వివాహం అంగరంగ వైభవంగా జరిగింది. నూతన వధూవరులను సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ రవీంద్రనాథ్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వై రవీంద్రబాబు వధూవరులకు శుభాకాంక్షలు తెలిపి నిండు నూరేళ్లు సుఖంగా సంతోషంగా ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఆర్ వెంకట్రావు, రామకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సయ్యద్ మౌలాలి, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు షేక్ గులాం హుస్సేన్, డి శ్రీనివాస్, వీరరెడ్డి, పోతల ప్రభాకర్, పీవీ మస్తాన్రావు, వజ్రాల సుబ్బారావు, జీపి రామారావు, గుజ్జుల బాలిరెడ్డి ఇతర నాయకులు పాల్గొన్నారు.

ఈనెల 21న ఒంగోలులో సామాజిక సాధికార బస్సు యాత్ర

– మాజీ మంత్రి, ఎమ్మెల్యే బాలినేని వెల్లడి

విశాలాంధ్ర-ఒంగోలు : ఈనెల 21వ తేదీన ఒంగోలులో జరిగే సామాజిక సాధికార బస్సు యాత్రలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు మాజీ మంత్రి ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస్‌రెడ్డి కార్యకర్తల దిశానిర్దేశం చేశారు. నగరంలోని ఏమ్మెల్యే బాలినేని నివాసంలో ఒంగోలు నగర పార్టీ నాయకులు, కార్యకర్తలతో మాజీ మంత్రి ఒంగోలు ఏమ్మెల్యే బాలినేని శ్రీనివాస్ రెడ్డి సామాజిక సాధికార బస్సు యాత్ర పై సమీక్ష సమావేశం నిర్వహించారు. నాయకులు కార్య కర్తలను ఉద్దేశించి బాలినేని మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారని వారికీ ఈ ప్రభు త్వంలో జరిగిన న్యాయం ప్రజలకు వివరించేం దుకు సామాజిక సాధికార బస్సు యాత్ర రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఈనెల 21వ తేదీన ఒంగోలు నగరంలో బస్సు యాత్ర జరుగు తుందని ఈ బస్సు యాత్రలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల చైర్మన్లు డైరెక్టర్లు, కార్పొ రేటర్లు, డివిజన్ అధ్యక్షులు పాల్గొని విజయ వంతం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో మేయర్ గంగాడ సుజాత, కూడా చైర్మన్ సింగరాజు మీనా కుమారి, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు సయ్యద్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు గోలి తిరుపతిరావు, గంటా రాము, అయినాబత్తిన ఘనస్యం, సువర్ణ, డివిజన్ కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు, వివిధ కార్పొరేషన్ చైర్మన్ డైరెక్టర్లు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమ రథసారథి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : రాష్ట్రంలో పలు సంక్షేమ పథకాలను అమలు పరుస్తూ సంక్షేమ రథసారధిగా పేరుగాంచిన వ్యక్తి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని మండల కన్వీనర్ గంట రమణారెడ్డి తెలిపారు. బుధవారం మండల కేంద్రమైన దోర్నాల సచివాలయం- పరిధిలో స్థానిక ఉపాధి కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే అనే ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల వైసీపీ కన్వీనర్ గంటా రమణారెడ్డి సారధ్యంలో గ్రామ సర్పంచ్ చిత్తూరీ హారిక,అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమా లో పాల్గొన్న గంటా రమణారెడ్డి, రాష్ట్ర మహిళా అధ్యక్షుల నాయకుడు షేక్ అబ్దుల్ మజీద్, దోర్నాల సర్పంచి చిత్తూర్ హారిక, ఎంపీపీ భర్త గుమ్మ యల్లేష్, మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత ఇప్పటివరకు నిర్వి రామంగా నవరత్నాల ద్వారా పలు సంక్షేమ కార్యక్రమాల్ని ప్రారంభించి ఏ ఒక్క పథకం ఆగిపోకుండా నిర్విరామంగా కొనసాగిస్తున్న ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని ఆయన అన్నారు. అందుకే రాష్ట్రంలో ఉన్న ప్రజలు మరల జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటు న్నారని ఆయన తెలిపారు .ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి రాబోయే ఎన్నికల్లో తిరిగి ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డిని చూడాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాల లోగోలను ప్రారంభించారు. ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో నాసర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ దర్శనం నాగయ్య, ఉప సర్పంచ్ దూదేకుల గంటవాని పల్లె సర్పంచ్ భర్త వెంకటేశ్వర్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం నుండి పడి యువకునికి గాయాలు

విశాలాంధ్ర-కురిచేడు : మండలంలోని పొట్లపాడు నుండి దొనకొండ పోయే రోడ్డు మార్గంలో ద్విచక్ర శోధకుడు ప్రమాదవశాత్తు అదుపుతప్పి క్రిందపడి యువకునికి స్వల్ప గాయాలైన సంఘటన బుధవారం చోటు చేసుకుంది వివరాల ప్రకారం దొనకొండ మండలం ఎదురు రాళ్లపాడు గ్రామానికి చెందిన కిరణ్ యువకుడు ద్విచక్ర వాహనం మీద వస్తూ ఆదుపుతప్పి పొట్లపాడు రోడ్డులో కింద పడే స్వల్ప గాయాలయ్యాయి.

పేకాటరాయుళ్ల అరెస్ట్

28,870రూపాయలు స్వాధీనం

విశాలాంధ్ర-పుల్లలచెరువు : మండలంలోని ముటుకుల గ్రామ శివారులో కొత్తగా కడుతున్న మిద్దెలో పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను బుధవారం అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై శ్రీహరి విలేకరులకు తెలిపారు. ఐదుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి 28,870 రూపాయల నగదు, పేకముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. వారిని కోర్టులో హాజరుపరచనున్నట్లు తెలిపారు. గ్రామాల్లో కొత్త వ్యక్తులు సంచరించినా, పేకాటలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న పోలీసు లకు సమాచార మందించాలని, సమాచారం ఇచ్చినవారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్సై శ్రీహరి తెలిపారు.

మద్యం తాగి వాహనం నడిపితే కఠిన చర్యలు

ఎస్సై రామకృష్ణ

విశాలాంధ్ర-దర్శి : మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని దర్శి ఎస్సై రామకృష్ణ అన్నారు. మద్యం సేవించి వాహ నం నడిపిన ఇద్దరు వ్యక్తులను దర్శి సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ఒకరికి పది రోజులు జైలు శిక్ష మరొకరికి వారం రోజులు జైలు శిక్ష విధించారు. మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేయడమైనది అన్నారు. వాహనదారులు వాహ నం నడిపేటప్పుడు మద్యం సేవించకుండా సురక్షి తంగా ఇంటికి చేరాలని అదేవిధంగా వాహన ద్రవ్య కరపత్రాలు లైసెన్సు తప్పనిసరిగా వారి వద్ద ఉండాలని అన్నారు.

పశు ఆరోగ్య సంరక్షణ కార్డులు పంపిణీ

విశాలాంధ్ర-మద్దిపాడు : బుధవారం నాడు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో స్థానిక పశువైద్యశాల ద్వారా మండలం లోని పాడి రైతులకు డి.డి. ఎ. రమేష్ బాబు పశు ఆరోగ్య సంరక్షణ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని మద్దిపాడు ఎ.డి. వెటర్నరీ కార్యాలయ పరిధిలో ప్రారంభించారు. ముందుగా మద్దిపాడు గ్రామానికి చెందిన పాడి రైతు కాకర్ల మధు బాబుకు ఈ పశు ఆరోగ్య సంరక్షణ కార్డును అందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, ప్రతి 6 పశు వులకు ఒక కార్డు చొప్పున లేదా ప్రతి 20 గొర్రెలకు/మేకలకు ఒక కార్డు చొప్పున పశుసంవర్ధక శాఖ జారి చేస్తుందని ఆయన తెలిపారు. పశువుకు సంబంధించిన చెవిపోగు సంఖ్య, చేపట్టిన ఆరోగ్య పరిరక్షణ చర్యలు, పునరుత్పత్తి వివరములు మరియు ప్రభుత్వ సేవలు ఈ కార్డులో నమోదు చేయబడతాయన్నారు. ఈ కార్డు వలన పాడి రైతులకు పశువులకు సంబంధించి వ్యాక్సినేషన్ ఎప్పుడు చెయ్యాలి అనే విషయం అవగాహన ఉంటుందని అదేవిధంగా బార్ కోడ్ పుస్తకము మీద అంటించి దానిని ఆన్లైన్ లో నమోదు చేయడం వలన పశు సంవర్ధక శాఖ అధికారులకు కూడా సంబంధిత పశువుల గురించిన వివరాలు అందుబాటులో ఉంటాయి అన్నారు. గ్రామ వెటర్నరి అసిస్టెంట్ లు తరచుగా పశువులను సందర్శించే క్రమములో తిరిగి పొర్లె పశువులను గుర్తించి తగిన చికిత్స అందించడం ద్వారా ఉత్పత్తి దశకు తెచ్చి ఈతకు ఈతకు మధ్య వ్యవధిని తగ్గించడం తద్వారా పాల ఉత్పత్తి గణనీయంగా పెంచడం వలన తలసరి ఆదాయం పెరుగు తుందని తెలిపారు. పశుసంవర్ధక శాఖ నుండి అందే సేవలు ముఖ్యంగా పశునష్ట పరిహార పథక వివరాలను నమోదు చేయడం జరుగుతుందని మరియు ఈ కార్డు వలన పశు గణన గురించి ఖచితమైన సమాచారం అందు బాటులోకి వచ్చి తద్వారా పశుసంవర్ధక శాఖ చేపట్టవ లసిన పథకాలు, సేవలను మెరుగుపరచు కోవడానికి ప్రణాళిక రూపకల్పన బడ్జెట్ కేటాయింపుల వంటి విషయాలు సులభతరమై పశువుల ఉత్పత్తులను పెంచు కునే మార్గాలను అన్వేశించడానికి వీలవుతుందని డి.డి ఎ రమేష్ బాబు తెలిపారు. ఈ అవకాశాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పాడి రైతులను కోరడమైనది. ఈ కార్యక్రమములో ఎ.డి.డా.కె. సుగన్య రావు మరియు పశువైద్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



విశాలాంధ్ర-పెద్దారవీడు : స్థానిక శాఖ గ్రంథాలయం నందు 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా బుధవారం పుస్తక ప్రదర్శన జరిగింది. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు చెస్ కమిషన్ డ్రాయింగ్ నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో 20 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

డ్రాఫ్ట్ ల్యాండ్ రిజిస్టర్ పూర్తి చేయాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : రీ సర్వే చేసిన గ్రామాల్లోని భూముల వివరాలను డ్రాఫ్ట్ ల్యాండ్ రిజిస్టర్‌లో నమోదు చేయాలని తహసిల్దార్ మహమ్మద్ నయీమ్ అహ్మద్ అన్నారు. మండలంలోని పోలవరం వద్దగల వేదా ఫార్మసీ కళాశాలలో బుధవారం రీ సర్వే డిఎల్ఆర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్రీ ఫేస్‌లో ఎనిమిది గ్రామాలు ఎంపిక అయ్యాయని అందులో అవిసెన వారి పాలెం, సింగనపాలెం, బట్లపల్లి గ్రామాలలో రి సర్వే పూర్తిచేయడం జరిగిందన్నారు. మరో ఐదు గ్రామాలైన కొమ్మువరం, చిన్నఉల్లగల్లు, వేముల బండ, తమ్మలూరు చింతలపూడి గ్రామాలలో రీ సర్వే జరుగుతుందని ఆ గ్రామాలకు సంబంధించిన భూముల వివరాలను డ్రాఫ్ట్ ల్యాండ్ రిజిస్టర్ లో పొందు పరచాలని సూచించారు. ఎప్పటికప్పుడు భూములు వివరాలు ఆన్లైన్లో నమోదు చేసి సంబంధిత నివేదికలను కార్యాలయంలో అందజేయాల న్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ జి పుల్లారెడ్డి, ఈ సర్వే డిప్యూటీ తహసిల్దార్ ఎ స్రవంతి, మండల సర్వేయర్ విష్ణువర్ధన్, సీనియర్ అసిస్టెంట్ పి శేషగిరిరావు, వీఆర్వోలు, విలేజ్ సర్వేయర్లు, తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి : మార్కాపురం

I.A.No.771/2022 in O.S.No.158/2020

గొలమారి శంకరరెడ్డి (Died) his LR's
గొలమారి శివకుమారి మరియు ఇతరులు
– పిటీషనర్లు/వాదులు

మధ్య

గొలమారి గాలిరెడ్డి – రెస్పాండెంటు/ప్రతివాది

టు

గొలమారి గాలిరెడ్డి, తండ్రి బాల వీరారెడ్డి, వయస్సు 68సం॥లు, హిందు, వ్యాపారము, ఇందిరమ్మ కాలనీ, 2వ లైను, మార్కాపురం పట్టణం & మండలం.

నోటీసు

పై దావాలో మొదటి వాది గొలమారి శంకరరెడ్డి మృతి చెందినాడని అతని వారసులు అయిన 2,3,4 వాదులను శంకరరెడ్డి వారసులుగా గుర్తించమని పిటీషను వేయడంతో వచ్చిన అబేటుమెంటు ఆర్డరును రద్దు చేయమని మరియు జరిగిన జాప్యమును నివారించమని పిటీషన్లు వేసి ఉన్నారు. దరిమిలా కోర్టువారు మీకు నోటీసు ఆర్డరు చేసి ఉన్నారు. ఆ నోటీసు మీకు వాదులు పలుమార్లు పంపినప్పటికి వాటిని మీరు తీసుకోకుండా తిప్పి పంపుటచే కోర్టువారు ఈ ప్రకటన ద్వారా మీకు నోటీసు పంపుచున్నారు. కావున ఈ ప్రకటన చూసి తేది. 17-11-2023న పైన తెలిపిన కోర్టువారి ఎదుట ఉదయం 10.00గంటలకు మీరు స్వయముగా కాని, మీ ఏజెంటు ద్వారాకాని లేక మీ న్యాయవాది ద్వారాకాని హాజరు కాగలరు. అట్లుకాని యెడల కోర్టువారు మీ పరోక్షమందు తీర్మానము చేయుదురు.

(ఘనమైన కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

హియరింగు తేది : 17-11-2023
సమయము : ఉదయం గం॥10.30ని॥లకు

U. Ravindra Nath,
Advocate & Ex. Addl. PP.,
Opp. Cross Roads Restaurant,
Harsha Medical Upstairs,
Tarlupadi Road, Markapur - 523316.
cell : 9989285859

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి : మార్కాపురం

I.A.No.770/2022 in O.S.No.158/2020

గొలమారి శంకరరెడ్డి (Died) his LR's
గొలమారి శివకుమారి మరియు ఇతరులు
– పిటీషనర్లు/వాదులు

మధ్య

గొలమారి గాలిరెడ్డి – రెస్పాండెంటు/ప్రతివాది

టు

గొలమారి గాలిరెడ్డి, తండ్రి బాల వీరారెడ్డి, వయస్సు 68సం॥లు, హిందు, వ్యాపారము, ఇందిరమ్మ కాలనీ, 2వ లైను, మార్కాపురం పట్టణం & మండలం.

నోటీసు

పై దావాలో మొదటి వాది గొలమారి శంకరరెడ్డి మృతి చెందినాడని అతని వారసులు అయిన 2,3,4 వాదులను శంకరరెడ్డి వారసులుగా గుర్తించమని పిటీషను వేయడంతో వచ్చిన అబేటుమెంటు ఆర్డరును రద్దు చేయమని మరియు జరిగిన జాప్యమును నివారించమని పిటీషన్లు వేసి ఉన్నారు. దరిమిలా కోర్టువారు మీకు నోటీసు ఆర్డరు చేసి ఉన్నారు. ఆ నోటీసు మీకు వాదులు పలుమార్లు పంపినప్పటికి వాటిని మీరు తీసుకోకుండా తిప్పి పంపుటచే కోర్టువారు ఈ ప్రకటన ద్వారా మీకు నోటీసు పంపుచున్నారు. కావున ఈ ప్రకటన చూసి తేది. 17-11-2023న పైన తెలిపిన కోర్టువారి ఎదుట ఉదయం 10.00గంటలకు మీరు స్వయముగా కాని, మీ ఏజెంటు ద్వారాకాని లేక మీ న్యాయవాది ద్వారాకాని హాజరు కాగలరు. అట్లుకాని యెడల కోర్టువారు మీ పరోక్షమందు తీర్మానము చేయుదురు.

(ఘనమైన కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

హియరింగు తేది : 17-11-2023
సమయము : ఉదయం గం॥10.30ని॥లకు

U. Ravindra Nath,
Advocate & Ex. Addl. PP.,
Opp. Cross Roads Restaurant,
Harsha Medical Upstairs,
Tarlupadi Road, Markapur - 523316.
cell : 9989285859

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి : మార్కాపురం

I.A.No.772/2022 in O.S.No.158/2020

గొలమారి శంకరరెడ్డి (Died) his LR's
గొలమారి శివకుమారి మరియు ఇతరులు
– పిటీషనర్లు/వాదులు

మధ్య

గొలమారి గాలిరెడ్డి – రెస్పాండెంటు/ప్రతివాది

టు

గొలమారి గాలిరెడ్డి, తండ్రి బాల వీరారెడ్డి, వయస్సు 68సం॥లు, హిందు, వ్యాపారము, ఇందిరమ్మ కాలనీ, 2వ లైను, మార్కాపురం పట్టణం & మండలం.

నోటీసు

పై దావాలో మొదటి వాది గొలమారి శంకరరెడ్డి మృతి చెందినాడని అతని వారసులు అయిన 2,3,4 వాదులను శంకరరెడ్డి వారసులుగా గుర్తించమని పిటీషను వేయడంతో వచ్చిన అబేటుమెంటు ఆర్డరును రద్దు చేయమని మరియు జరిగిన జాప్యమును నివారించమని పిటీషన్లు వేసి ఉన్నారు. దరిమిలా కోర్టువారు మీకు నోటీసు ఆర్డరు చేసి ఉన్నారు. ఆ నోటీసు మీకు వాదులు పలుమార్లు పంపినప్పటికి వాటిని మీరు తీసుకోకుండా తిప్పి పంపుటచే కోర్టువారు ఈ ప్రకటన ద్వారా మీకు నోటీసు పంపుచున్నారు. కావున ఈ ప్రకటన చూసి తేది. 17-11-2023న పైన తెలిపిన కోర్టువారి ఎదుట ఉదయం 10.00గంటలకు మీరు స్వయముగా కాని, మీ ఏజెంటు ద్వారాకాని లేక మీ న్యాయవాది ద్వారాకాని హాజరు కాగలరు. అట్లుకాని యెడల కోర్టువారు మీ పరోక్షమందు తీర్మానము చేయుదురు.

(ఘనమైన కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

హియరింగు తేది : 17-11-2023
సమయము : ఉదయం గం॥10.30ని॥లకు

U. Ravindra Nath,
Advocate & Ex. Addl. PP.,
Opp. Cross Roads Restaurant,
Harsha Medical Upstairs,
Tarlupadi Road, Markapur - 523316.
cell : 9989285859

డ్రగ్స్‌పై అవగాహన

విశాలాంధ్ర-టంగుటూరు : జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో బాగంగా మొదట పుస్తక పఠనం ప్రాముఖ్యత, డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గవర్నమెంట్ ఆయుర్వేద డాక్టర్ ప్రియాంక మరియు టంగుటూరు శాతవాహన విద్యాలయ సంస్థ ప్రిన్సిపల్ కల్పనలు పాల్గొని రిబ్బన్ కత్తిరించి పుస్తక ప్రదర్శన ప్రారంభించారు. అనంతరం వేదిక పైన వారు డ్రగ్స్‌పై విద్యార్థిని విద్యార్థులకు వివరించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు విరివిగా పాల్గొన్నారు.

ఆర్ అండ్ బి రహదారిపై గుంతలు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మండలంలోని ఉప్పు గుండూరు మట్టికుంట ఆర్ అండ్ బి రహదారి అధ్వాన్నంగా తయారైంది. ఐదేళ్ల క్రితం నిర్మించిన రహదారిపై వాహనాలు రాకపోకలు అధికంగా ఉంటాయి. స్థానికంగా ఉన్న కోల్డ్ స్టోరేజీలకు అదేవిధంగా వ్యవసాయ ట్రాక్టర్లు అధికంగా తిరుగుతుంటాయి. ఈ క్రమంలోనే ఉప్పుగుండూరు మట్టిగుంట మధ్య రహదారిపై పలుచోట్ల గోతులు పడ్డాయి. ఇలాంటి రద్దీగా ఉండే రహదారిని అధికారులు నిత్యం పర్యవేక్షిస్తూ మరమ్మతులు చేయాల్సి ఉంది. అయితే అధికారులు ఈ రహదారి మరమ్మత్తుల గురించి మరిచి పోయారు. దీంతో ప్రస్తుతం రహదారి గోతులమైన మారుతుంది. ఇక ఈ గోతుల్లో వర్షపు నీరు నిలిచి మరింత పెద్దగా మారుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు తక్షణమే మరమ్మతులు చేస్తే రోడ్డు మరింత దెబ్బతినకుండా ఉంటుంది. రోడ్డు పూర్తిగా దెబ్బ తింటే కోట్లాది రూపాయలు నిధులు వెచ్చించాల్సిన పరిస్థితి వస్తుంది. మొత్తం చేసే రోడ్డు దెబ్బ తినకుండా కాపాడుకోవడం ద్వారా ప్రజాధనాన్ని పొదుపు చేసిన వారు అవుతారు. అధికారులు తక్షణమే స్పందించి రోడ్డు మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

బస్సును ఢీకొన్న బైక్ ఒకరికి గాయాలు

విశాలాంధ్ర-త్రిపురాంతకం : త్రిపురాంతకం మండలంలోని కేశినేనిపల్లి సమీపంలో జాతీయ రహదారిపై ఆర్టీసీ బస్సును బైకు వెనుకనుండి ఢీకొట్టింది. దీనితో బైకుపై వున్న వసంత్ అనే యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి.ఈ రెండు వాహనాలు కుంట వైపు నుండి త్రిపురాంతక వైపు వెళ్తూ వుండగా ఈగటన చోటు చేసుకుంది. క్షతగాత్రునీ హై వే అంబులెన్స్ సహాయంతో మార్కాపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.సంఘటన స్థలాన్ని యస్ఐ సుదర్శన్ పరిశీలించి కేసు నమోదుచేసి దర్యాప్తు చెప్పారు.

వ్యవసాయ పరపతి సంఘ వారోత్సవాలు

విశాలాంధ్ర-త్రిపురాంతకం : త్రిపురాంతకం మండల కేంద్రంలో వ్యవసాయ పరపతి సంఘ వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం అసిస్టెంట్ రిజిస్టర్ బాలయ్య ఆధ్వర్యంలో వ్యవసాయ పరపతి సంఘ అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి అధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు దగ్గులు వేణుగోపాల్‌రెడ్డి జండా ఎగురవేశారు. అనంతరం గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ముందుగా తనకు ఈ పదవి బాధ్యతలు అప్పగించిన మంత్రి సురేష్‌కు మండల నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. డిసెంబర్ నెలాఖరు లోగా సొసైటీ బ్యాంక్,అదనపు యాఫ్ సి ఎ గూడెం వచ్చేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటివరకు రైతులకు రైతులకు కోటీ 30 లక్షల రూపాయలు రుణాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రతుతం బ్యాంక్ టర్నోవర్ మరింత పెరిగేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో యంపిటిసి రిబ్కా ప్రసాద్, సొసిటి సభ్యులు గుర్రం బాబురావు, పేరయ్య, చంద్ర శేకర్ వైసిపి యువజన నాయకులు కోటీ, సుబ్రమణ్యం, మండల రైతులు పాల్గొన్నారు.

కెనరా బ్యాంక్ ఏటీఎం సేవలు వినియోగించుకోండి

విశాలాంధ్ర-పామూరు : గత కొంతకాలం నుంచి కెనరా బ్యాంక్ ఎటిఎం సేవలు నిలిచి పోయాయని, ఇప్పుడు కొత్త ఏటీఎం మిషన్‌తో పునః ప్రారంభించడం జరిగిందని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగపరుచు కోవాలని కెనరా బ్యాంక్ మేనేజర్ గంటా వెంకటేశ్వరరావు తెలిపారు. కెనరా బ్యాంక్ కింద రూమ్ లో ఏటీఎం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. బ్యాంక్ వినియోగదారులు సకాలంలో రుణాలు చెల్లించి తిరిగి రుణాలను పొందాలని సూచించారు. రుణ గ్రహీతలు సమయానికి బ్యాంకు ఇఎంఐలు చెల్లిస్తూ సిబిల్ స్కోర్‌ను కాపాడుకోవాలని కోరారు.

జర్నలిస్టును పరామర్శించిన వైసీపీ నాయకులు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : ఓ ప్రముఖ దినపత్రికలో నాగులుప్పలపాడు మండల విలేకరిగా పనిచేస్తున్న కోనూరి వేణు తండ్రి రాఘవరావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. బుధవారం ఎంపీపీ నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి దంపతులు ఆరోగ్యశ్రీ ప్రత్యేక అధికారి యదాల అశోక్ బాబు నాగులుప్పలపాడు జడ్పిటిసి యాదాల రత్న భారతి కొత్తకోటలోని వేణు స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తన సంతాపాన్ని తెలియజేశారు. జర్నలిస్టులకు ఎల్లవేళలా అండగా ఉంటామని దంపతులు తెలియజేశారు. వారి వెంట లిడ్ క్యాప్ రాష్ట్ర డైరెక్టర్ కంచర్ల సుధాకర్, కాట్రగడ్డ శ్రీనివాస రావు, మద్దిసాని నాగేశ్వరరావు, జర్నలిస్ట్ యూనియన్ నాయకులు ఉప్పుటూరి రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ముత్తుముల సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ నాయకుడు

విశాలాంధ్ర-గిద్దలూరు : మండల బలిజ సంఘం మాజీ అధ్యక్షులు, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు,వైసిపి నాయకుడు దుత్తా బాల ఈశ్వరయ్య బుధవారం వైసిపి పార్టీని వీడి ముత్తుముల సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. దుత్తాను, ముత్తుముల పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించి పార్టీ కండువా వేయడం జరిగింది. జడ్పిటీసి బుడత మధుసూదన్ యాదవ్, పాలుగుళ ప్రతాపరెడ్డి, బీసీ నాయకులు ఓ వెంకట యాదవ్, కొమ్ము నూరు సర్పంచ్ రామసుబ్బారెడ్డి, టిడిపి నాయకులు వెంకటేశ్వర్లు, ఉన్నారు.

బకింగ్ హాం కెనాల్ బ్రిడ్జి పనులను నెలరోజుల్లో పూర్తి చేయించేలా చర్యలు

పనులకు శంకుస్థాపన చేస్తున్న బాలినేని తదితరులు

విశాలాంధ్ర-ఒంగోలు : కొత్తపట్నం నుంచి పల్లెపాలెం వరకు దెబ్బతిన్న రహదారితోపాటు బకింగ్ హామ్ కెనాల్ బ్రిడ్జి అసంపూర్తి పనులను నెలరోజుల్లో పూర్తి చేయించేలా అన్ని చర్యలు తీసుకుంటామని ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి అన్నారు. ఒంగోలు-కొత్తపట్నం రోడ్డులో కొత్తపట్నం నుంచి కె.పల్లెపాలెం వరకు రోడ్డు నిర్మాణానికి మంజూ రైన 2.75 కోట్లతో చేపట్టనున్న నిర్మాణ పనులకు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి శంకు స్థాపన చేసి శిలాఫలకాన్ని ఆవిష్క రించారు. శంకుస్థాపనతో కాకుం డా వెంటనే పనులు చేపట్టి త్వరితగతిన రోడ్డు నిర్మాణం చేస్తామని బాలి నేని శ్రీనివాసరెడ్డి అన్నారు. బకింగ్ హామ్ కెనాల్ బ్రిడ్జి నిర్మాణాన్ని 80 శాతం పనులు మాజీ ఎమ్మెల్యే చేశా నని చెబుతున్నాడని వాస్తవానికి అధి కారుల నివేదిక ప్రకారం కేవలం 44 శాతం పనులు మత్రమే చేయగలిగా రన్నారు. దీనికోసం 8 కోట్లు ఖర్చుచేస్తే నేనే ఇప్పుడు ఎమ్మెల్యే అయిన తరు వాత 9 కోట్ల రూపాయల పనులు చేయడం జరిగింద న్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపట్టిన పని 2018 నాటికే పూర్తి చేయాల్సి ఉండగా అప్పట్లో సక్రమంగా చేయక పోవడం వల్లనే కేంద్రం నిధులు నిలుపుదల చేసిందన్నారు. దానికి నిధులు ఇప్పించేందుకు సి.ఎం.తో మాట్లాడుతు న్నానని బాలినేని తెలిపారు. వాహనాలు వెళ్ళే విధంగా తన సొంత నిధులు 40 లక్షలు ఖరీదు చేసే మెటీరియల్ కాంట్రాక్టర్‌కు ఇప్పించి పనులు చేస్తే నేను డబ్బులు తీసుకొన్నానని దుర్మా ర్గంగా మాట్లాడటం సరికాదన్నారు. కొత్తపట్నంలో ఉన్న సమ స్యల పరిష్కారానికి అధికారులతో ప్రజల సమ క్షంలో ఈనెల 23న సమీక్షిం చనున్నట్లు తెలిపారు. గడప గడపకు కూడా అన్ని గ్రామాల్లో తిరిగి సమస్యలు తెలుసుకొని పరిష్కరిస్తానని తెలిపారు. ఎం.పి.పి. లంకపోతు అంజిరెడ్డి, రోడ్డు భవనాల శాఖ ఎస్.ఈ. దేవానందం, ఈ.ఈ. గోపినా యక్, డి.ఈ అరుణకుమారి, జే.ఈ. శ్రీకాంత్, కాంట్రాక్టర్ షాహూల్ హమీద్, ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ కుప్పం ప్రసాద్, వ్యవసాయ సలహా మండలి ఛైర్మెన్ ఆళ్ల రవీంద్రారెడ్డి, మద్దిపాడు ఎ.యం.సి. మాజీ ఛైర్మెన్ ఇనగంటి పిచ్చిరెడ్డి, వైసిపి నాయకులు గొర్రెపాటి శ్రీనివాస రావు, వాయల మోహనరావు, కాంతారెడ్డి, వెంకటేశ్వర్లు, బలగాని శ్రీనివాసరావు, వాయల సుమతి, ఎం.పి.టి.సి. సభ్యులు, ఈవోపిఆర్డి బాలచెన్న య్య, పి.ఆర్.డి.ఈ. శివరామకృష్ణ, పాల్గొన్నారు.

బీటీఏతోనే ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం

విశాలాంధ్ర-కనిగిరి : బీటీఏతోనే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమవుతాయని బీటీఏ జిల్లా అధ్యక్షులు దద్దాల శ్రీనివాసులు అన్నారు. బుధవారం కనిగిరి మండలం గురువాజిపేట వంగపాడు చీరలదిన్నె పాతపాడు గొల్లపల్లి పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం జిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలన్నారు. ఉపాధ్యాయు లకు రావలసిన డిఎ పెండింగ్ బకాయి లను వెంటనే మంజూరు చేయాలని కోరారు. ఉపాధ్యాయులకు రావలసిన పిఎఫ్ మరియు ఈ ఎల్ నిధులను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి టి ఏ కనిగిరి మండల అధ్యక్ష కార్యదర్శులు ఎం ప్రేమ్ కుమార్, జి రంగారావు, రాష్ట్ర నాయకులు ప్రతాప్, సిహెచ్ వెంకయ్య, సునీల్, సిహెచ్ మాలాద్రి, సెల్వ కుమార్ పాల్గొన్నారు.

ఆర్డీవోను కలిసిన సీపీఐ నాయకులు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : భారత కమ్యూనిస్టు పార్టీ మండల సమితి నాయకులు బుధవారం కనిగిరి రెవెన్యూ కార్యాలయంలో రెవెన్యూ డివిజనల్ అధికారి వారితో కలవడం జరిగింది. ముఖ్యంగా సీఎస్‌పురం మండలంలోని రెవెన్యూ సమస్యలు సచివాలయ సమస్యలు గురించి ప్రకాశం జిల్లా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మూర బోయిన వెంకట కొండయ్య అధికారి వారికి వివరిస్తూ సీఎస్‌పురం మండలం ప్రకాశం జిల్లాలోని విద్యాపరంగా ఆర్థికంగా వెనుకబడిన మండలమని ప్రభుత్వము మండల వ్యవస్థ నుండి గ్రామ సచివాలయ వ్యవస్థకు తీసుకువచ్చిన ప్పటికి ప్రజలకు ప్రభుత్వం ఆశించిన మేర ప్రజలకు రైతులకు మేలు చేకూర్చే విధంగా లేదని గ్రామ సచివాలయాంలో ఉద్యోగులను గ్రామంలో సంక్షేమ పథకాలు భూ సమస్యల గురించి అక్కడే అప్లికేషన్లు అప్లై చేయమని అడగ్గా వారికి తెలియని పరిస్థితిలో సమాధానం చెప్తున్నా రని మండల రెవెన్యూ తాసిల్దారు వారు సైట్ ఓపెన్ కావ డం లేదని సామాన్య పేద ప్రజలకు చెప్తూ కొంతమందికి మండల వారి లాగిన్ లోనే ముటేషన్లు చేస్తూ ఉన్నారని పక్క మండలాలలో ఏ గ్రామ సచివాలయంలో ఆ గ్రామంలోని ఆ గ్రామ సచివాలయ ఆపరేటర్లతో రెవెన్యూ విఆర్ఓ లాగిన్‌లో పనులు అయినప్పటికీ సిఎస్పురంలో తాసిల్దారు వారు చెప్తేనే మేము కొటేషన్ చేస్తాం అన్నట్టు మీ సేవలో చెప్తున్నారని తమరు సిఎస్పురం మండలాన్ని ప్రత్యేక దృష్టితో సచివాలయ సిబ్బందిని విఆర్ఓలను శిక్షణ ఇప్పించి పక్క జిల్లాల మండలాలు మాదిరిగా మా మండలంలో కూడా ఏ గ్రామానికి ఆ గ్రామంలోని ముటేషన్లు జరిపి ప్రజలకు రైతులకు న్యాయం చేయాలని ప్రజలకి ప్రభుత్వ అధికారులు ప్రజలకి సమాధానం చెప్పవలసిన అవసరం ఉందని పతి సచివాలయంలో భూ సమస్యల మీద సమస్యల మీద బోర్డులు ఏర్పాటు చేసి ప్రతి మండలానికి ఒక శశిలా ఆఫీసర్ నియమించి సచివాలయ సిబ్బంది తోటి పనులు చేయించాలని లేనిపక్షంలో ప్రభుత్వము ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసినట్లేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆయనతో పాటు సిఎస్పురం మండల ప్రధాన కార్యదర్శి ఎస్‌కెవై పెద్దమస్తాన్, జాయింట్ కార్యదర్శి గువ్వల నరసింహులు పాల్గొన్నారు.

27 నుంచి "కుల గణన సర్వే"

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : జిల్లాలో వివిధ సామాజిక వర్గాలకు సంబంధించిన వివరాలను కచ్చితమైన గణాంకాలతో సేకరించడానికి ఈ నెల 27 నుంచి "కుల గణన సర్వే" నిర్వహించబోతున్నట్లు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ చెప్పారు. ఈ ప్రక్రియలో అధికార యంత్రాంగానికి సహాయ సహకారాలు అందించాలని వివిధ కుల సంఘాలను, మత పెద్దలను ఆయన కోరారు. ఈ అంశంపై వారితో బుధవారం ఆయన కలెక్టరేట్ లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. కుల గణన సర్వే ఉద్దేశాలను ఈ సందర్భంగా వారికి వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ఆయా వర్గాల వారికి మరింత మెరుగ్గా అందేలా విధానపరమైన నిర్ణయం తీసుకోవడంలో ఉపయోగకరంగా ఉండటానికి ప్రభుత్వం ఈ సర్వే నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటికీ వెళ్లి ఈ వివరాలను నమోదు చేసుకుంటారని చెప్పారు. ఈ సర్వేపై కుల సంఘాలు కూడా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. కుల సంఘాలకు, మత పెద్దలకు ఈ సర్వేపై ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేయడంతోపాటు సలహాలు, సూచనలు తీసుకోవడానికి ఈ సమావేశం ఏర్పాటు చేశామని వారికి వివరించారు. ఈ కుల గణనను ఆధారంగా చేసుకునే కుల ధృవీకరణ పత్రాలు జారీ చేయబోమని, ఇప్పటి వరకు వర్తిస్తున్న సంక్షేమ పథకాలు ఏవీ తొలగింపబడవని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె. శ్రీనివాసులు, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మా నాయక్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి జగన్నాథరావు, జిల్లా బి.సి. సంక్షేమ అధికారి అంజల, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి సురేష్ కన్నా, బి.సి. కార్పొరేషన్ ఈ.డి. వెంకటేశ్వరావు, ఎస్.సి. కార్పొరేషన్ ఈ.డి. అర్జున్ నాయక్, జిల్లా సచివాలయాల నోడల్ ఆఫీసర్ ఉషారాణి, కార్పొరేషన్ల డైరెక్టర్లు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

350 మందికి ఉచిత వైద్య సేవలు

విశాలాంధ్ర-ఒంగోలు : స్థానిక ఆలూరి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో బుధవారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరంలో 350 మంది ఉచిత వైద్య సేవలు పొందారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని వాత్సల్య హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ ఏ వి సుందరరావు ప్రారంభించారు. రోగులకు ఈసీజీ, రక్త పరీక్షలు, ఎక్స్ రే, అల్ట్రా సౌండ్ పరీక్షలు ఉచితంగా నిర్వహించినట్లు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రమ తెలిపారు. వైద్య శిబిరంలో న్యూరో సర్జరీ విభాగంలో డాక్టర్ ఏ వి సుందర రావు, ఆప్తామాలజి డాక్టర్ బాలసుమన్, ఆర్థోపెడిక్ డాక్టర్ రవి, జనరల్ సర్జరీ, జనరల్ మెడిసిన్ డాక్టర్ వెంకట్, గైనకాలజీ డాక్టర్ అనసూయ, ఈ ఎన్ టి డాక్టర్ సాయి ప్రసాద్ లు రోగులకు ఉచిత వైద్య సేవలు అందించారు. రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేయడంతో పాటుగా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. డాక్టర్ మనం సింగయ్య మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ హెల్త్ కార్డులను పంపిణీ చేశారు. ఈ హెల్త్ కార్డు ద్వారా ప్రతి పేషెంట్ కు వారి కుటుంబ సభ్యులకు ఏడాది పాటు ఉచిత ఓపి, లేబరేటరీ లో 20 శాతం, హాస్పిటల్ అడ్మిట్ అయిన వారికి 15 శాతం రాయితీ ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డాక్టర్ ఏవి సుందర రావు మాట్లాడుతూ ఆలూరి మల్టీ స్పెషాలిటీ అత్యుత్తమ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ గా తీర్చిదిద్దే ఉద్దేశంతో పనిచేస్తున్నామని తెలిపారు. హాస్పిటల్లో క్రిటికల్ కేర్ సేవలతో పాటు, ఎమర్జెన్సీ విభాగం పటిష్టంగా ఉందని ఈ సేవలను జిల్లా ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. హాస్పిటల్ ఆవరణంలో రిహాబిలిటేషన్ సెంటర్ ను పెరాలసిస్ పేషెంట్లు, యాక్సిడెంట్ మరియు ట్రామా కేసులకు ఉపయోగపడే విధంగా అత్యుత్తమ వైద్య పరికరాలతో, నిష్ణాతుడైన ఫిజియోథెరపీ వైద్యుల ద్వారా రిహాబిలిటేషన్ నెలలోపు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా రూ. 1.60 లక్షల జాయింట్ రీ ప్లేస్మెంట్ సర్జరీని కేవలం రూ.95 జాన్సన్ అండ్ జాన్సన్ ఇంప్లాంట్స్ అందిస్తున్నామని హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్సాతులూరి మూర్తి తెలిపారు. మధ్య తరగతి పేద ప్రజలకు అత్యంత నాణ్యమైన వైద్య సేవలు తక్కువ ధరకే అందిస్తామని డాక్టర్ రమ తెలిపారు. ఈ కార్యక్రమంలోడాక్టర్ సాయి గణేష్, డాక్టర్ వెంకట్, మార్కెటింగ్ మేనేజర్ గోపి, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

మెరిట్ విద్యార్థులను ప్రోత్సహించేందుకు కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ జాతీయ స్థాయి ప్రతిభా పోటీ పరీక్ష

విశాలాంధ్ర-ఒంగోలు : కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ విజయవాడ హైదరాబాద్ క్యాంపస్ లలో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశానికై జాతీయ స్థాయిలో ప్రతిభ పరీక్షని డిసెంబర్ 15 నుంచి 17వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ అడ్మిషన్స్ విభాగం డైరెక్టర్ డాక్టర్ జె శ్రీనివాసరావు తెలిపారు.బుధవారం ఒంగోలు శ్రీ చైతన్య కళాశాల ఆవరణలో పోటీ పరీక్షకు సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ జాతీయస్థాయిలో జరిగే ఈ పరీక్షలో ప్రతిభావంతులైన విద్యార్థులకు 100 కోట్ల రూపాయల మేర మెరిట్ స్కాలర్షిప్స్ అందజేయనున్నట్లు వివరించారు. అదేవిధంగా కేఎల్ డీమ్డ్ విశ్వవిద్యాలయంలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన మౌలిక వసతులు కల్పిస్తున్నామని ప్రపంచంలోని అనేక ప్రముఖ విశ్వవిద్యాలయాలతో ఒప్పందం చేసుకొని అత్యుత్తమ విద్యను అందిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ ఇంటర్నేషనల్ అడ్మిషన్స్ ఇంచార్జ్ డాక్టర్ జె షణ్ముఖ కుమార్, ఆంధ్రప్రదేశ్ కర్ణాటక కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ జోనల్ హెడ్ బి శివరామకృష్ణ,చైతన్య కళాశాల డీన్ రామకృష్ణ, ప్రిన్సిపల్స్ వెంకయ్య రామాంజనేయులు, శ్రీధర్ రామిరెడ్డి మరియు కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ ప్రకాశం మరియు నెల్లూరు జిల్లా మేనేజర్ రాంబాబు ఆంజనేయ వరప్రసాదరావు, కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యాశాఖ పనితీరుపై ధ్వజమెత్తిన సభ్యులు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని నాగంపల్లి గణివానిపాడు పలుపాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు సక్రమంగా పాఠశాలకు రావడంలేదని హాజరుకాని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని నాగంపల్లి ఎంపీటీసీ సభ్యుడు మురళి గణివానిపాడుపాడు సర్పంచి లక్ష్మి సాంబ వెంకటేశ్వర్లు మాజీ ఎంపీపీ గొట్లగట్టు ఎంపీటీసీ సభ్యుడుఉడుముల రామ నారా యణరెడ్డి పలువురు సభ్యులు ధ్వజమెత్తారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాల యంలో ఎంపీపీ ఎం మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావే శంలో ఎంఈఓ ఎస్ కే డాంగే షరీఫ్‌ను నిలదీశారు. ఉపాధ్యాయులు సమయ పాలనపాటించడం లేదని మీ పర్యవేక్షణ కొరబడిందని ప్రశ్నించారు. గొట్లగట్టులో స్మశానానికి స్థలం కేటాయించడంలో రెవెన్యూ అధికారులు అలసత్వం వహిస్తు న్నారని పలు సమావేశాల్లో ఈ విషయంపై అధికారులు దృష్టికి తెచ్చిన ఫలితం లేదని సమస్యలు పరిష్కరించని సమావేశాలు ఎందుకని గొట్ల గట్టు సర్పంచి పెరికేసుకు దేవ్ విమర్శించారు. మండలంలో సాగర్ నీటి సరఫరా సక్రమంగా జరగటం లేదని మండల పరిషత్ ఉపాధ్యక్షుడు మెట్టు వెంకటరెడ్డి అధికారుల దృష్టికి తీసుకు వచ్చారు. కార్యక్రమంలో వైద్యాధికారులు ఎస్పీ బాలయ్య నరేంద్ర సిడిపిఓ సుధా మారుతి ఎంఈఓ 2 నరసింహారావు వ్యవసాయ అధికారిని కే ప్రసన్న రంగలక్ష్మి ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నారాయణస్వామి విద్యుత్ ఏఇ రామకృష్ణ ఏపీఓ గోపాలకృష్ణ ఈఓఆర్డి జనార్ధన్ బస వైద్యాధికారిణి అమూల్యవారి వారి శాఖల పనితీరుపై సమీక్షించారు. సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు పంచాయతీ కార్యదర్శులు వీఆర్వోలు అధికారులు హాజరయ్యారు.

అగ్రిసెట్‌లో ర్యాంకర్లకు అభినందనలు

విశాలాంధ్ర-దర్శి : రాష్ట్ర స్థాయిలో అగ్రి సెట్‌లో ర్యాంకులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను ప్రిన్సిపల్ సైంటిస్ట్ అండ్ హెడ్ డాక్టర్ బి. ప్రమీల రాణి అభినందించారు మరియు శాస్త్రవేత్త డాక్టర్ రాజేష్ చౌదరి ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం దర్శి వ్యవసాయ పరిశోధన కేంద్రంకు అనుబంధంగా ఉన్న వ్యవసాయ పాలటెక్నిక్ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు 2023 సెప్టెంబర్ 1వ తేదీ అగ్రిసెట్ పరీక్షలు నిర్వహించగా 2023 పరీక్ష ఫలితాలను అక్టోబర్ నెలలోవె లివడినా. పరీక్ష ఫలితాలల్లో దర్శి వ్యవసాయ పరిశోధన కేంద్రకుచెందిన వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ర్యాంకులు వీరిలోఎం హర్షిని 37వ ర్యాంకు, ఎన్ నాగేశ్వరి 80 వ ర్యాంకు, ఎస్‌డి హష్ రఫ్ 124 వ ర్యాంకు,వి . తేజశ్రీ163 వ ర్యాంకు బ్యూలా217వ ర్యాంకులు సాధించారు. కళాశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించారు.

ఏ సమయంలో నైనా సేవకు సిద్ధం

విశాలాంధ్ర-కంభం : కంభంలోని ఆంధ్ర బ్యాంక్ దగ్గర నడిరోడ్డుపై గుంత వెలసింది. ఈ మధ్యకాలంలో నాయక్ వీధి పరిసర ప్రాంతాలలో విద్యుత్‌తో ఓల్టేజ్ సమస్య ఉండడంతో కొంతమంది ప్రజలు ఎంపీటీసీ 2 ఎస్ఎండి రఫీకి తమ సమస్యలను తెలపడం జరిగింది. సమస్యను పూర్తిగా విన్న ఎంపీటీసీ రఫీ విద్యుత్ అధికారులతో మరియు పంచాయతీ అధికారులతో ఈ సమస్య గురించి అడిగి తెలుసుకున్నారు. నాలుగు రోజులుగా ప్రతిరోజు నిత్యం వాటికి సంబంధించిన శాఖ అధికారులతో ఫోన్ చేసి సమస్య గురించి అడుగుతున్న కాంట్రాక్టర్లు మరియు అధికారులు స్పందించడం లేదని వాపోయారు. ఈ సమస్య ఇలానే ఉంటే ఆ గుంతకు సంబంధించి సమస్యను పరిష్కరించాలని తానే స్వయంగా రంగంలోకి దిగి, ఆగుంతను పూడ్చి, నిత్యం వందలాది వాహనాలు తమ గమ్యాలకు అటు ఇటు వెళుతుంటాయి అలాగే ప్రభుత్వాలకు సంబంధించిన బ్యాంకు మరియు చుట్టుపక్కల పాఠశాలలో ఉండడంతో ప్రజలు పొరపాటున గుంతలో ఎక్కడ పడిపోతారని ఎంపీటీసీ ఎస్ఎండి రఫీ, వాపోయారు, అలాగే నాయక్ వీధిలో వందలాది ఇల్లులు ఉండడంతో అటు ఇటు వెళ్లేవారికి అడ్డంగా ఉందని వివరించారు. ఎస్ఎండి రఫీ ఆ కాంట్రాక్టర్ పై ఆగ్రహించి ప్రతిరోజు ఈరోజు రేపు అంటూ సమస్యను పక్కదారి పట్టిస్తున్నారని. ఆగ్రహించారు ఈ సమస్య కాంట్రాక్టర్ తో కాదని తానే స్వయంగా రంగంలో దిగి ఆ గుంతను సిమెంటు ద్వారా పూడ్చివేశారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎక్కడైనా ఎప్పుడైనా ప్రజల కోసం అహర్నిశలు కష్టపడతానని ఎంపీటీసీ ఎస్ ఎం డి రఫీ తెలిపారు, అలాగే ఇలాంటి నాయకుడు మా నాయక్ వీధిలో ఉండడం మాకు ఎంతో గర్వకారణం అని ప్రజలు ప్రశంసాలతో ముంచెత్తారు.

ఎన్నికల సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ఎన్నికల సంబంధిత విధులలో పాల్గొనే సిబ్బంది ఏ మాత్రం నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ శ్రీ.ఏ.ఎస్. దినేష్ కుమార్ హెచ్చరించారు. ఓటర్ల జాబితా సవరణకు సంబంధించిన క్లెయిమ్స్ పరిష్కారం పై బుధవారం కలెక్టరేట్లోని స్పందనహాలులో సంతనూతలపాడు నియోజకవర్గ బి.ఎల్.ఓ.లు, సూపర్వైజర్లతో ఆయన ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ క్లెయిమ్స్ అన్నీ ఈ నెలాఖరులోగా కచ్చితంగా క్లియర్ చేయాలని స్పష్టం చేశారు. రోజువారీ ప్రగతి నివేదికను తనకు పంపించాలని ఆదేశించారు. లోపరహితమైన ఓటర్ల జాబితాను రూపొందించడంలోనే ఎన్నికల ప్రక్రియ దాదాపు సగం పూర్తయినట్లుగా ఉంటుందన్నారు. అందుకే ఎలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా ఓటర్ల జాబితాను రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. బి.ఎల్. ఓ. లలో సచివాలయ సిబ్బంది కూడా ఉన్నందున ఎన్నికలకు సంబంధించిన విధులను మన రెగ్యులర్ డ్యూటీ కాదనే అభిప్రాయంతో ఎవరూ ఉండరాదని, ప్రభుత్వం నుంచి జీతం తీసుకుంటున్న ఏ ఉద్యోగినైనా చట్టప్రకారం ఎన్నికల విధులలో ఉపయోగించుకోవచ్చు అని చెప్పారు. వాలంటీర్లను ఎంత మాత్రమూ భాగస్వా ములను చేయవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె. శ్రీనివాసులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వరకుమార్, నియోజకవర్గంలోని, తహసీల్దారులు పాల్గొన్నారు.

గ్రామాలలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయించాలి

విశాలాంధ్ర ముండ్లమూరు : గ్రామాల్లో మురుగు నీరు నిల్వ ఉన్నచోట ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని ఎంపీడీవో ఎన్ వి ఎల్ హనుమంతురావు అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఉపాధి శాఖ అధికారులతోసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకునే వారికి ఉపాధి పథకం ద్వారా 55 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇంకుడు గుంతల వలన మురుగునీరు నిలవ లేకుండా చేసుకోవచ్చన్నారు. దోమల బెడద తగ్గుతుందన్నారు. గ్రామాల్లో గృహాల నిర్మించుకునే వారికి 90 రోజులు పాటు ఉపాధి పని దినాలు కల్పించి 23 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇన్చార్జి ఎపిఓ మురళి, పాల్గొన్నారు.

వైఎస్సార్ భీమా అందజేత

విశాలాంధ్ర-కంభం : కంభం పట్టణంలోని గచ్చు కాలువ వీధిలో మంగళ వారం రోజు గుండెపోటుతో ప్రైవేటు గ్యాస్ మెకానిక్ మండ్ల వెంకటేశ్వర్లు గుండెపోటుతో మరణించాడు. బుధ వారం వైఎస్సార్ భీమా 2లక్షల రూపాయల నగదును గచ్చు కాలువ వీధిలోని మండ్ల వెంకటేశ్వర్లు నివాసం దగ్గరి వెళ్లి మృతుని భార్యకు సర్పంచ్ పల్నాటి బోడయ్య, ఉప సర్పంచ్ సయ్యద్.ఖాసిం చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఎన్.రామ్మూర్తి,ఎంపీటీసీ - 3 ఇమ్మడి. నాగరాజు,సచివాలయం 1 వెల్ఫేర్ అసిస్టెంట్ సయ్యద్.రహంతుల్లా, వైసీపీ నాయకులు, పాల్గొన్నారు.

విద్యుత్ చౌర్యానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు

విశాలాంధ్ర-పుల్లలచెరువు : విద్యుత్ చౌర్యానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని విద్యుత్ ఈఈ నాగేశ్వరరావు హెచ్చరించారు. మండలంలో విద్యుత్ ఈఈ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మండలంలో అక్రమ విద్యుత్ వాడకం దార్లపై దాడులు నిర్వహించారు. ఆదనపు లోడు వినియోగిస్తున్న 26 సర్వీసులకు రూ.97,400లు, విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న 77 మందికి 3,13,000రూపాయలు జరిమానా విధించినట్లు ఏఈ కిషోర్ తెలిపారు.విజిలెన్స్ డీఈ వి.శ్రీనివాసరావు, డీఈ ఏ.శ్రీనివాసరావు,ఏఈ బి.కోటేశ్వంరావు ఏఈ మోలాలి ఖాన్, ఆపరేషన్ డీఈ బి.వై. శేషగిరిరావు,డీఈ ఎస్.సియానాయక్,ఈ దాడులు నిర్వహించారు.

శాఖా గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన, డిబేట్

విశాలాంధ్ర-తర్లుపాడు : మండల కేంద్రమైన తర్లుపాడులోని స్థానిక శాఖ గ్రంథాలయంలో గ్రంథపాలకుడు పి.వి.సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థిని, విద్యార్థులకు పుస్తక ప్రదర్శన, డిబేట్ లాంటి కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉపాధ్యాయులు పి కోటి మోహన్, సంజీవరావు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోటి మోహన్ మాట్లా డుతూ గ్రంథాలయములో అనేక రకాల పుస్తకాలు, మాక్సిన్లు, కాంపిటీషన్ బుక్స్, గ్రూపుకు సంబంధించిన బుక్స్, అనేక రకాల పుస్తకాలు ఉన్నాయన్నారు. 16వ తేదీన గ్రంథాలయంలో విద్యార్థులకు వ్యాసరచన ఉంటాయని ఈ కార్యక్రమంలో కూడా విద్యార్థిని విద్యార్థులకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందానికి, విద్యార్థిని విద్యార్థులకు, గ్రామ పివి సుబ్బారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

జగనన్నతోనే ప్రజల ఆర్థికాభివృద్ధి

విశాలాంధ్ర-వెలిగండ్ల : జగనన్నతోనే ప్రజల ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుంది వైఎస్ఆర్సిపి వెలిగండ్ల మండల నాయకులు నాగూర్ యాదవ్ అన్నారు. బుధవారం మండలంలోని కంకణంపాడు గ్రామంలో ఆంధ్ర రాష్ట్రానికి జగన్ మోహన్‌రెడ్డి మరోసారి సీఎం ఎందుకు కావాలో వివరించేందుకు సర్పంచ్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ప్రజలు నేడు సుభిక్షంగా ఉన్నారన్న ఆర్థికంగా అభివృద్ధి సాధించా రన్న జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాతనే సాధ్యమైందని కనిగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే అయిన తర్వాత అన్ని సామాజిక వర్గాలకు సమాన అవకాశాలను పరిపాలనలో తారతమ్య భేదాలు లేకుండా అందరికీ అవకాశాలు కల్పించిన ఏకైక ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్ అని ఎంతోమంది శాసనసభ్యులు మారినప్పటికీ ఇటువంటి ఎమ్మెల్యే ఎన్నడూ కనిగిరిలో రాజకీయంగా పరిపాలన పరంగా అన్ని వర్గాల వారికి అవకాశాలు కల్పించారని అన్నారు.